

5

గేమ్‌ఛేంజర్‌గా యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 198 బుధవారం 29 అక్టోబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## శృంగేరీ పీఠాధిపతిని కలుసుకున్న సిఎం రేవంత్

**వేములవాడ ఆలయ విస్తరణపై చర్చలు**



**హైదరాబాద్,అక్టోబర్ 28 (జర్నలిస్ట్ వార్త) :** హైదరాబాద్ పర్యటనలో ఉన్న శృంగేరీ పీఠం ఆచార్య శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీస్వామిని సిఎం రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్÷-తో కలసి శంకరమఠంలో వేంచేసి వున్న స్వామిని దర్శించుకున్నారు. ఆయనతో వేములవాడ ఆలయ పునరుద్దరణ పనులపై చర్చించారు. సంప్రదాయ దుస్తుల్లో వెళ్లి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే సిఎంకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేశారు.

## ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి.. నామినేట్ చేయనున్న జపాన్!

**టోక్యోలో ప్రధాని సనే టకైచీతో ట్రంప్ భేటీ సందర్భంగా ప్రకటన**

**థాయ్‌లాండ్-కంబోడియా, గాజా శాంతి ఒప్పందాల ఘనత ట్రంప్‌దేనన్న జపాన్ ప్రధాని**

**ఇప్పటికే ట్రంప్‌ను నామినేట్ చేసిన ఇజ్రాయెల్, పాకిస్థాన్, కంబోడియా వంటి దేశాలు**

**కీలక ఖనిజాలపై అమెరికా, జపాన్ మధ్య ఒప్పందం**



ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను నామినేట్ చేసే దేశాల జాబితాలో జపాన్ కూడా చేరనుంది. ప్రస్తుతం ఆసియా పర్యటనలో ఉన్న ట్రంప్‌కు మద్దతు తెలుపుతున్నట్లు జపాన్ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు వైట్‌హౌస్ ఒక ప్రకటన విడుదల చేసింది**మిగతాది** 2లో...

## కాకినాడ వద్ద తీరం దాటిన మొంథా తుఫాన్

**గంటకు 9నుంచి 110 కిమీ వేగంతో గాలులు**

**అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**

**అమరావతి వాతావరణ శాఖ వెల్లడి**



**అమరావతి,అక్టోబర్ 28 (జర్నలిస్ట్ వార్త) :** ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు సమీపంలో మొంథా తుపాన్ తీరాన్ని తాకిందని అమరావతి ఐఎండీ ప్రకటించింది. పూర్తిగా తీరాన్ని దాటేందుకు మూడు నుంచి నాలుగు గంటలు సమయం పట్టే అవకాశం ఉందని పేర్కొంది. తీరాన్ని దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని స్పష్టం చేసింది. కాకినాడ-మచిలీపట్నం మధ్య మొంథా తుపాన్ తీరాన్ని తాకిందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. గడిచిన 6 గంటల్లో గంటకు 17 కి.మీ వేగంతో తుపాన్ కదిలిందని పేర్కొన్నారు. ప్రస్తుతానికి మచిలీపట్నానికి 120 కిమీ, కాకినాడకి 110 కిమీ, విశాఖపట్నానికి 220 కిమీ దూరంలో కేంద్రీకృతమైందని తెలిపారు.**మిగతాది** 2లో...



# సినీ కార్మికులకు ప్రభుత్వం అండ



**టిక్కెట్ల రేట్లలో కార్మిక సంక్షేమం కోసం 20శాతం**

**ఆరోగ్యశ్రీ, ఇళ్ల స్థలాలు, పిల్లలకు ప్రత్యేక స్కూలు**

**సినీకార్మిక సంఘం సన్మాన సభలో సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,అక్టోబర్ 28 (జర్నలిస్ట్ వార్త) :** ప్రపంచ సినీ పరిశ్రమకు హైదరాబాద్ నగరం వేదిక కావాలనేది తన సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. యూసుఫ్‌గూడలో నిర్వహించిన సినీ కార్మికుల అభినందన సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సినీ కార్మికుల సంక్షేమంపై సీఎం పలు కీలక హామీలు ఇచ్చారు. కృష్ణా నగర్‌లో మూడు నుంచి నాలుగు ఎకరాల్లో కార్మికుల పిల్లల కోసం **మిగతాది** 2లో...

## తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు



2లో.

**80టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రణాళికలు చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష**

## సొంత జిల్లాకు రేవంత్ అన్యాయం

**పాలమూరు-రంగారెడ్డి పై నిర్లక్ష్యం**

**జిల్లా ప్రజలు రేంవత్‌ను క్షమించరు**

**ఉదండాపూర్ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు**

**జాగృతి జనంబాటలో కవిత డిమాండ్**



**మహబూబ్‌నగర్,:** సొంత జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి తీరని అన్యాయం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన కరివెన రిజర్వాయర్‌ను సందర్శించి కవిత మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చారిత్రక అన్యాయం చేస్తున్నారని.. జిల్లా ప్రజలు ముఖ్యమంత్రిని, కాంగ్రెస్ పార్టీని క్షమించరని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌లను సుప్రీంకోర్టు సస్పెన్షన్‌లో పెట్టినా.. రివ్యూ పిటిషన్ వేయకపోవటం దారుణమని మండిపడ్డారు. సీడబ్ల్యూసీ ప్రాజెక్ట్‌ల పర్మిషన్ ఆపేసి లిస్ట్ లోంచి తీసేసినా కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవటం లేదన్నారు.**మిగతాది** 2లో...

## మాజీ మంత్రి హరీశ్ రావుకు పితృవియోగం



- **హరీశ్ రావు తండ్రి సత్యనారాయణ రావు కన్నుమూత**
- **వయోభారంతో హైదరాబాద్‌లోని నివాసంలో తుదిశ్వాస**
- **హరీశ్ రావు కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతి**
- **దివంగత నేత ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన**
- **పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖుల సంతాపం**
- **తన బావ పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించిన బీఆర్ఎస్ అధినేత**



**హైదరాబాద్,అక్టోబర్ 28 (జర్నలిస్ట్ వార్త) :**
మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి. హరీశ్ రావు ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తండ్రి సత్యనారాయణ రావు (95) మంగళవారం ఉదయం హైదరాబాద్‌లోని తన నివాసంలో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలియగానే ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా సంతాప సందేశాన్ని విడుదల చేసింది. "మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యుడు టీ హరీశ్ రావు గారి తండ్రి సత్యనారాయణ రావు గారి మరణం పట్ల ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు తీవ్ర సంతాపం తెలిపారు.**మిగతాది** 2లో...

## చకచకా మూసీ రివర్‌ఫ్రంట్

### వేగంగా కదులుతున్న పనులు

- **మూసీ అభివృద్ధిలో కీలక ముందడుగు**
- **కార్పొరేషన్‌కు 734 ఎకరాల భూమి బదలాయింపు**
- **భూములను కేటాయిస్తూ సీసీఎల్‌ఏ ఉత్తర్వులు**
- **ప్రాజెక్టు కోసం ఏడీబీ నుంచి రూ. 4,100 కోట్ల రుణం**
- **కేంద్ర ప్రభుత్వం నుంచి సూత్రప్రాయ అంగీకారం**
- **నవంబర్‌లో డీపీఆర్ సిద్ధం చేయనున్న ప్రభుత్వం**



**హైదరాబాద్,అక్టోబర్ 28 (జర్నలిస్ట్ వార్త) :**
తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న మూసీ నది సుందరీకరణ, అభివృద్ధి ప్రాజెక్టులో కీలక ముందడుగు పడింది. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు 734.07 ఎకరాల భూమిని **మిగతా** 2లో...

## మావోయిస్టు అగ్రనేత బండి సరెండర్

**తెలంగాణ డీజీపీ సమక్షంలో లొంగిపోయిన బండి ప్రకాశ్**

**45 ఏళ్లుగా మావోయిస్టు పార్టీలో క్రియాశీలకం**

**మంచిర్యాల జిల్లా మందమర్రిలో జన్మించిన ప్రకాశ్**




2లో.


## 8వ వేతన సంఘం విధివిధానాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం

**కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల పెంపుపై సిఫార్సులు**

**నియామకం జరిగిన 18 నెలల్లోగా కమిషన్ నివేదిక సమర్పణ**

**సుమారు 50 లక్షల ఉద్యోగులు, 65 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనం**

**2026 జనవరి 1 నుంచి సిఫార్సులు అమల్లోకి వచ్చే అవకాశం**



2లో.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# మాజీ మంత్రి హరీశ్ రావుకు పితృవియోగం

(మొదటి పేజి తరువాయి)

వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. హరీశ్ రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.సత్యనారాయణ రావు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి. ఆయన మరణవార్త తెలియగానే బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్ రావుతో పాటు పలువురు పార్టీ నేతలు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ ప్రముఖులు, కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటిస్తున్నారు. హరీశ్ రావు నివాసానికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు పలువురు నేతలు సిద్ధమవుతున్నారు.సత్యనారాయణ రావు అంత్యక్రియలు సాయంత్రం హైదరాబాద్ ఫిల్మ్ నగర్‌లోని మహాప్రస్థానంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఈ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఆయన భౌతికకాయానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళులర్పించారు.



కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఉన్న సత్యనారాయణ రావు పార్థివ దేహానికి ఆయన పుష్పాంజలి ఘటించారు. అనంతరం హరీశ్ రావును, ఆయన తల్లి, తన ఏడో సోదరి అయిన లక్ష్మిని కేసీఆర్ పరామర్శించారు.సత్యనారాయణ రావు, కేసీఆర్‌కు స్వయానా బావ అవుతారు. ఈ సందర్భంగా తన బావతో ఉన్న అనుబంధాన్ని కేసీఆర్ గుర్తుచేసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సత్యనారాయణ రావు మృతి



వార్త తెలిసిన వెంటనే కేసీఆర్ ఫోన్‌లో హరీశ్ రావుతో మాట్లాడి ధైర్యం చెప్పిన విషయం తెలిసిందే.అదే విధంగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా సత్యనారాయణ రావు భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా సత్యనారాయణ రావుకు నివాళులర్పించి, హరీశ్ రావు కుటుంబాన్ని పరామర్శించారు.

# మావోయిస్టు అగ్రనేత బండి సరెండర్

## తెలంగాణ డీజీపీ సమక్షంలో లొంగిపోయిన బండి ప్రకాశ్

మావోయిస్టు పార్టీకి తెలంగాణలో మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. దశాబ్దాలుగా పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న సీనియర్ నేత బండి ప్రకాశ్ అలియాస్ ప్రభాత్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో జనజీవన స్రవంతిలో కలిశారు.దాదాపు 45 సంవత్సరాలుగా సీపీఐ (మావోయిస్టు) పార్టీలో బండి ప్రకాశ్ క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, నేషనల్ పార్క్ ఏరియాకు కీలక ఆర్గనైజర్‌గా ఆయన పలు ముఖ్య బాధ్యతలు నిర్వర్తించారు. మంచిర్యాల జిల్లా మందమర్రి ఆయన స్వస్థలం.1982-84 మధ్యకాలంలో జరిగిన 'గో టు ద విలేజెస్' ఉద్యమంలో రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్‌యూ) తరఫున ఆయన పనిచేశారు. ఆ తర్వాత మావోయిస్టు పార్టీ అనుబంధ సంస్థ అయిన సింగరేణి కార్మిక సంఘానికి అధ్యక్షుడిగా కూడా వ్యవహరించారు.ఇటీవల కాలంలో పలువురు కీలక మావోయిస్టు నేతలు లొంగిపోతున్న నేపథ్యంలో, దాదాపు నాలుగున్నర దశాబ్దాల అనుభవం ఉన్న బండి ప్రకాశ్ వంటి సీనియర్ నేత లొంగిపోవడం పార్టీకి కోలుకోలేని దెబ్బ అని పోలీసు వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ పరిణామం మావోయిస్టు ఉద్యమంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి..

(మొదటి పేజి తరువాయి).

సోమవారం జపాన్ పర్యటనకు వచ్చిన డొనాల్డ్ ట్రంప్, ఆ దేశ నూతన ప్రధాని సనే టకైచీతో సమావేశమయ్యారు. టోక్యోలోని అకసకా ప్యాలెస్‌లో జరిగిన ఈ భేటీ సందర్భంగా, నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ నామినేషన్‌కు తాము మద్దతిస్తామని టకైచీ స్పష్టం చేసినట్లు వైట్‌హౌస్ పేర్కొంది. అయితే, దీనిపై జపాన్ ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

ఈ సమావేశంలో అంతర్జాతీయ శాంతి స్థాపన కోసం ట్రంప్ చేస్తున్న కృషిని టకైచీ కొనియాడారు. ముఖ్యంగా థాయ్‌లాండ్-కంబోడియా మధ్య శాంతి ఒప్పందం, గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చడంలో ట్రంప్ కీలక పాత్ర పోషించారని ఆమె ప్రశంసించారు. "అధ్యక్షా, మీరు థాయ్‌లాండ్, కంబోడియా మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని సాధించడంలో విజయం సాధించారు. అలాగే, మధ్యప్రాచ్యంలో మీరు ఇటీవల కుదిర్చిన ఒప్పందం అపూర్వమైనది, చారిత్రాత్మకమైనది" అని టకైచీ అన్నారు. ఆసియాలో అమెరికాకు జపాన్ అత్యంత విశ్వసనీయ మిత్రదేశంగా ఉంది. ఈ పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ మూలకాలపై ఒక ముఖ్యమైన ఒప్పందం కూడా జరిగింది.అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ట్రంప్ తనను తాను 'శాంతి అధ్యక్షుడు'గా అభివర్ణించుకుంటున్నారు. గాజా యుద్ధం, భారత్-పాకిస్థాన్ ఉద్రిక్తతలు, థాయ్‌లాండ్-కంబోడియా వివాదం సహా మొత్తం ఎనిమిది యుద్ధాలకు ముగింపు పలికినట్లు ఆయన పలు సందర్భాల్లో పేర్కొన్నారు. ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి ఆయనకు దక్కనప్పటికీ, ఇజ్రాయెల్, పాకిస్థాన్, కంబోడియా, థాయ్‌లాండ్ వంటి అనేక దేశాలు ఇప్పటికే ఆయన అభ్యర్థిత్వానికి బహిరంగంగా మద్దతు తెలిపి, అధికారికంగా నామినేట్ చేశాయి.ఆసియా పర్యటనలో భాగంగా ట్రంప్ మొదట మలేషియాలో పర్యటించి ఆసియాన్ సదస్సులో పాల్గొన్నారు. అనంతరం జపాన్‌కు చేరుకున్నారు. బుధవారం ఇక్కడి నుంచి దక్షిణ కొరియాకు బయలుదేరనున్నారు. అక్కడ ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార (ఎపెక్) సదస్సులో పాల్గొంటారు. వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో కూడా ట్రంప్ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నారు.

# చకచకా మూసీ రివర్‌ఫ్రంట్

(మొదటి పేజి తరువాయి)

బదలాయిస్తూ భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) లోకేశ్ కుమార్ సోమవారం ఉత్తర్వులు (జీవో 138) జారీ చేశారు. దీంతో ప్రాజెక్టు పనులు మరింత వేగవంతం కానున్నాయి.గతంలో పలు ప్రభుత్వ రంగ సంస్థలకు కేటాయించిన భూములను ఇప్పుడు మూసీ కార్పొరేషన్‌కు అప్పగించారు. ఈసా నది సమీపంలోని గండిపేట మండలం పరిధిలోని హిమాయత్ సాగర్, కిసమత్‌పూర్‌తో పాటు రాజేంద్రనగర్ మండలంలోని ప్రేమావతిపేట్, బుద్వేల్ ప్రాంతాల్లో ఈ భూములు ఉన్నాయి. టీఈఈఆర్ఎల్, ఐఐపీహెచ్, వాలంతరి వంటి సంస్థలకు కేటాయించిన భూములతో పాటు, శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో హెచ్ఎండీఏ లేఅవుట్ కోసం కేటాయించిన భూమిని కూడా మూసీ ప్రాజెక్టు కోసం బదలాయించారు.అయితే, ఈ భూములు ఏపీ పునర్విభజన చట్టంలోని 10వ షెడ్యూల్ పరిధిలో ఉన్నందున, ఏవైనా న్యాయపరమైన వివాదాలు, ఇతర నిబంధనలకు లోబడి తదుపరి చర్యలు ఉంటాయని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. భూములను కోల్పోయిన సంస్థలకు ప్రత్యామ్నాయంగా ఫ్యూచర్ సిటీలో స్థలాలను కేటాయించనున్నట్లు తెలిపింది.

భూ కేటాయింపు ప్రక్రియ ఒకవైపు కొనసాగుతుండగా, మరోవైపు ప్రాజెక్టుకు అవసరమైన నిధుల సమీకరణలో కూడా పురోగతి సాధించారు. మూసీ అభివృద్ధి కోసం ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) నుంచి రూ. 4,100 కోట్ల రుణం పొందేందుకు కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. గతంలో ప్రపంచ బ్యాంకు నుంచి రుణం తీసుకోవాలని భావించినా, తాజాగా ఏడీబీ నుంచి నిధులు స్వీకరించేందుకు పురపాలక శాఖ అధికారులు ఒప్పందం చేసుకున్నారు. సెప్టెంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన సందర్భంగా ఏడీబీ ప్రతినిధులతో అధికారులు సమావేశమై చర్చలు జరపగా, రుణం మంజూరుకు ఏడీబీ సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రస్తుతం ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపకల్పనపై అధికారులు దృష్టి సారించారు. నవంబర్ నాటికి డీపీఆర్ సిద్ధం చేసి, కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# 8వ వేతన సంఘం విధివిధానాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం

**అక్టోబర్ 28 (జర్నలిస్ట్ వార్త):**
కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఇది శుభవార్త. లక్షలాది మంది ఎదురుచూస్తున్న 8వ కేంద్ర వేతన సంఘం (8%ష్ట జవత్తీఖ్రీ ్రాఖఎ జశీఎఎఱంంఱశీఅ%) ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం సమావేశమైన కేంద్ర కేబినెట్.. 8వ వేతన సంఘం ఏర్పాటుకు సంబంధించిన విధివిధానాలకు (%వతీఎం శీట =వటవతీవఅఎవ%) ఆమోదముద్ర వేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షనర్ల చెల్లింపుల పెంపుపై ఈ కమిషన్ త్వరలో తన పనిని ప్రారంభించనుంది.ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా సుమారు 50 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షల మందికి పైగా పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది. వేతన సంఘం ఒక తాత్కాలిక వ్యవస్థలా పనిచేస్తుంది. ఇందులో ఒక ఛైర్‌పర్సన్, ఒక పార్ట్‌టైమ్ సభ్యుడు, ఒక మెంబర్-సెక్రటరీ ఉంటారు. ఈ కమిషన్ తన నియామకం జరిగిన తేదీ నుంచి 18 నెలల్లోగా ప్రభుత్వానికి తన సిఫార్సులను సమర్పించాల్సి ఉంటుంది. అవసరమైతే, తుది సిఫార్సులకు ముందే మధ్యంతర నివేదికలు కూడా ఇచ్చే వెసులుబాటును కల్పించారు.సిఫార్సులు చేసేటప్పుడు కమిషన్ పలు కీలక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కేబినెట్ నిర్దేశించింది. దేశ ఆర్థిక పరిస్థితి, ఆర్థిక క్రమశిక్షణ ఆవశ్యకత, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధుల లభ్యత వంటి అంశాలను పరిశీలించనుంది. అలాగే, ఈ సిఫార్సుల ప్రభావం రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వ్యవస్థపై ఎలా ఉంటుందో కూడా అంచనా వేయనుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు (%ూూఖ%), ప్రైవేట్ రంగంలోని ఉద్యోగుల జీతభత్యాలు, పని పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుని నివేదిక రూపొందించాల్సి ఉంటుంది.సాధారణంగా ప్రతి పదేళ్లకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం వేతన సంఘాన్ని ఏర్పాటు చేస్తుంది. ఉద్యోగుల జీతభత్యాలు, పదవీ విరమణ ప్రయోజనాలు, ఇతర సేవా నిబంధనలను సమీక్షించి, వాటిలో మార్పులను సూచించడం ఈ కమిషన్ ప్రధాన విధి. ఈ క్రమంలో, 8వ వేతన సంఘం సిఫార్సులు 2026 జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని అంచనా వేస్తున్నారు. 7వ వేతన సంఘాన్ని 2014 ఫిబ్రవరిలో ఏర్పాటు చేయగా, దాని సిఫార్సులను ప్రభుత్వం 2016 జనవరి నుంచి అమలు చేసిన విషయం తెలిసిందే. 8వ వేతన సంఘం ఏర్పాటుపై ప్రభుత్వం 2025 జనవరిలో ప్రకటన చేసింది. తాజాగా కేబినెట్ ఆమోదంతో ఈ ప్రక్రియ అధికారికంగా ముందుకు సాగనుంది.

# తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు

## 80టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రణాళికలు

## చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష

హైదరాబాద్,**అక్టోబర్ 28 (జర్నలిస్ట్ వార్త):** తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించే దుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు. అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై మంగళవారం జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు. సీఆర్ పాటిల్‌కి తాను రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించారు. తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టుల వారీగా అధ్యయనం చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సీఎం చర్చించారు. బ్యారేజీల రిపేర్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఆయా ప్రాజెక్టుల వారీగా పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు.

# సొంత జిల్లాకు రేవంత్ అన్యాయం

(మొదటి పేజి తరువాయి)

వెంటనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహబూబ్ నగర్ జిల్లాకు వచ్చిన కవిత ప్రజలతో మాట్లాడారు. మహబూబ్ నగర్ జిల్లాకు నీరిచ్చే వరప్రదాయని కృష్ణానది అని కొనియాడారు. తెలంగాణ సిద్దించిన తర్వాత అలాంటి కృష్ణానదిపై పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ డిజైన్ చేసుకోవటం జరిగిందని చెప్పారు. కేసీఆర్ హయాంలోనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పనులు 80 శాతం పూర్తి అయ్యాయని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్ళైనా సరే ప్రాజెక్ట్ ఒక్క అడుగూ ముందుకుపడలేదని విమర్శించారు. ఉదండాపూర్, కరివెనలో ఒక త్తటెడు మట్టి కూడా ఎత్తిపోయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నార్లపూర్- ఏదుల టన్నెల్ పనులను చేయటం లేదన్నారు. ఒక పక్క ఉన్న నీళ్లను వాడుకోవటం లేదని.. మరో పక్క ఆల్మట్టి ఎత్తు పెంచితే మాట్లాడటం లేదని దుయ్యబట్టారు. తక్షణమే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఉదండాపూర్ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు ఇవ్వాలనికవిత డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ ను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఉదండాపూర్ నిర్వాసిత రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత పాల్గొని మాట్లాడారు. భూ నిర్వాసితులకు ఏ రోజు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందో ఆనాటి రేటు కట్టి ఇవ్వాలని చెప్పారు. 2021 నాటికే కటాఫ్ పెట్టటం సరికాదని.. పరిహారం ఇచ్చే నాటికి 18 ఏళ్లు నిండిన వారందరికీ ఇవ్వాల్సిందేనని అన్నారు. తప్పు బీఆర్ఎస్ చేసిందా? కాంగ్రెస్ చేసిందా? అని కాదని.. ఇక్కడ ప్రజలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మంచి జరగాలని మాత్రమే తాను ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయని.. మిగతా పనులు ఈ ప్రభుత్వం చేస్తుందా? లేదా? చెప్పాలని ప్రశ్నించారు. జనంబాటలో భాగంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులతో మాట్లాడారు. తెలంగాణ రాకముందు మహబూబ్ నగర్ లో నీళ్ల కరువు ఎలా ఉండేదో అందరికీ తెలుసని చెప్పారు. వందల ఎకరాలు ఉన్న వారు కూడా నీళ్లు లేక వలస పోయారని ఆనాటి రోజులను గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారానీటి సమస్యలను అధిగమించామని చెప్పారు. కృష్ణా నది నీళ్లను వినియోగించుకోవాలని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ ను కేసీఆర్ చేపట్టారని తెలిపారు. ఉదండాపూర్ రిజర్వాయర్ సహా అన్ని పనులు 80 శాతం వరకు అప్పుడే పూర్తయ్యాయని అన్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. రేవంత్ రెడ్డి గెలిచి కూడా రెండేళ్లు అయ్యిందని చెప్పారు. ఇప్పటి వరకు ప్రాజెక్ట్ పనులను పూర్తి చేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ కోసం భూములు ఇవ్వటానికి ఇక్కడి ప్రజలు పెద్ద మనసు చేసుకొని ఒప్పుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# సినీ కార్మికులకు ప్రభుత్వం అండ

(మొదటి పేజి తరువాయి)

కార్పొరేట్ స్థాయి పాఠశాల నిర్మిస్తాం. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్ కూడా అందిస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీతో పాటు ఉచిత వైద్యం కూడా అందిస్తాం అని చెప్పారు. తన మాటకు కట్టుబడి కృష్ణానగర్‌కు వచ్చానని గుర్తుచేసిన రేవంత్.. కార్మికుల కోసం ప్రభుత్వం చేయాల్సిన పనులు చేస్తాం. వెల్ఫేర్ ఫండ్‌కు 10 కోట్లు ఇస్తున్నాం. కష్టాల్లో ఉన్న కార్మికుల కోసం ఆ నిధులు వినియోగించండని అన్నారు. అంతేకాకుండా, సినిమా టికెట్ రేట్లు పెంచాలంటే కార్మికులకు 20 శాతం వాటా తప్పనిసరి ఇవ్వాల్సిందేనని అన్నారు.. ఆ వాటా వెల్ఫేర్ ఫండ్‌కు బదిలీ అవ్వాలి. లేదంటే టికెట్ ధరల పెంపుకు జీఓ ఇవ్వం అని స్పష్టం చేశారు. నిర్మాతలు, కార్మికులు కుటుంబ సభ్యుల్లా ఉండాలని సూచించారు. ఫైటర్స్, టెక్నీషియన్ల నైపుణ్యం పెంచేందుకు ఫ్యూచర్ సిటీలో భూమి కేటాయిస్తామని తెలిపారు. మీకు అవసరం ఉన్నప్పుడు మీకు అందుబాటులో ఉంటా. ప్రభుత్వం ఎల్లప్పుడూ మీ వెన్నంటి ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.సినీ కార్మికుల శ్రమ నాకు బాగా తెలుసు. మీ కష్టాలు తెలుసుకోలేనంతగా నా కళ్లు మూసుకోలేదని పేర్కొన్నారు. సినీ పరిశ్రమకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని సీఎం హామీ ఇచ్చారు. ఒకప్పుడు సినీ పరిశ్రమ అంటే మద్రాసే అనుకునే వారు. కానీ, నేడు తెలుగు సినిమా ఆస్కార్ అవార్డుల వరకు వెళ్లగలిగింది. ఈ గౌరవం తెర వెనుక కష్టపడే కార్మికుల శ్రమ ఫలితమే అని రేవంత్ అభినందించారు. నిలిచిపోయిన నంది అవార్డులను ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరుతో అవార్డులను ఇస్తున్నామని సీఎం తెలిపారు. హాలీవుడ్ కూడా తెలంగాణకు వచ్చి షూటింగ్ చేసుకునేలా మారాలి. చిన్న సినిమాలను తక్కువ చేసి చూసే ప్రసక్తే లేదు. ఐటీ రంగానికి ఎంత ప్రాధాన్యత ఇస్తామో, సినిమా పరిశ్రమకూ అంతే ప్రాధాన్యత ఇస్తాం అని ఆయన అన్నారు. ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో.. ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతే. మీరు అండగా ఉంటే హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకువస్తా. హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్‌సిటీ, హైదరాబాద్‌లో షూటింగ్‌లు జరిగేలా బాధ్యత తీసుకుంటాం. ప్రభుత్వం చేయగలిగిన పనులు చేస్తాం. సినిమా టికెట్ల పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో 20శాతం కార్మికులకు ఇవ్వాలి. కార్మికులకు లాభాల్లో 20శాతం ఇస్తేనే టికెట్ల ధరలు పెంచుకునేందుకు జీవో ఇస్తాం. త్వరలోనే సినీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం అని సీఎం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం కృషి చేసినట్లు చెప్పిన సీఎం రేవంత్. 1964లో నంది అవార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. హైదరాబాద్ కు సినీ పరిశ్రమ రావడంలో మర్రిచెన్నారెడ్డి పాత్ర కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఎంతో మందిని సంప్రదించి పరిశ్రమను తెచ్చారని గుర్తుచేశారు. డాక్టర్ ప్రభాకర్ రెడ్డి సినీ కార్మికులను ఆదుకున్నారని.. కార్మికుల కోసం పది ఎకరాలు ఇచ్చారని తెలిపారు. పరిశ్రమను ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు సీఎం. సినీ కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు , పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ వద్ద తీరం దాటిన మొంథా తుఫాన్

పూర్తిగా తీరం దాటడానికి 3-4 గంటల సమయం పడుతోందన్నారు. దీని ప్రభావంతో కోస్తా వెంబడి గంటకు 90-100 కిమీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వివరించారు. ప్రజలు సురక్షితంగా ఇంట్లోనే ఉండాలన్నారు. కృష్ణా జిల్లాలోని గుడివాడలో తుఫాను ప్రభావంతో భారీ గాలులతో పలుచోట్ల ప్రధాన రహదారుల్లో చెట్లు నేలకూలాయి. ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్, గుడివాడ ముదినేపల్లి ప్రధాన రహదారిలో వృక్షాలు నేల కూలాయి. గుడివాడ - విజయవాడ ప్రధాన రహదారిలో వృక్షాలు నేలకొరిగాయి. దీంతో రోడ్డుకి ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోయింది. హుటాహుటిన విపత్తు స్పందన / అగ్నిమాపక శాఖ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. చిమ్మ చీకటిలో ఆధునిక యంత్ర సామాగ్రితో రోడ్లపై కూలిన చెట్లను బృందాలు తొలగిస్తున్నాయి. ముదినేపల్లి ప్రధాన రహదారిలో కూలిన వృక్షాలను గుడివాడ రూరల్ పోలీసులు తొలగించారు. ప్రకాశం జిల్లాలో తుపాను ప్రభావంతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు పడుతున్నాయి. ఈదురు గాలులతో ఒంగోలుతో పాటు తీర ప్రాంత గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. నాగులుప్పలపాడు మండలం చదలవాడ వద్ద రామన్న చెరువుకి గండి పడింది. ఒంగోలు - చీరాల రహదారిపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు క్లియర్ చేస్తున్నారు. వర్షాల ధాటికి సంతనూతలపాడు చెరువు నిండి అలుగు పారుతుంది. ఒంగోలు - చీమకుర్తి రహదారిపై వరద నీరు భారీగా ప్రవహిస్తోంది. ముందస్తు చర్యల్లో భాగంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. చెట్లు పడి, విద్యుత్ తీగలు తెగి, స్తంభాలు కూలిన ప్రదేశాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. పరిస్థితిని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. నిపిపివేసిన ప్రాంతాల్లో త్వరితగతిన విద్యుత్ పునరుద్ధరించేలా మంత్రి ఆదేశాలు జారీ చేశారు. సమస్య తలెత్తిన ప్రాంతాల్లో సిబ్బంది వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.

# చేపలు పెంపకం ద్వారా మత్స్యకారుల కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి కృషి

### రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి



**గణపురం/అక్టోబర్28 (జర్నలిస్ట్ వార్త):** చేపలు పెంపకం ద్వారా మత్స్యకారుల కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని రాష్ట్ర మత్స్య, పాడి, పశు సంవర్ధక యువజన సర్వీసులు క్రీడలు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలో ని రిజర్వాయర్ లో 14 లక్షల 50 వేల సైజు గలిగిన 21 లక్షల 21 వేల రూపాయలు విలువైన చేప పిల్లలను నూరు శాతం సబ్సిడీపై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, రాష్ట్ర మత్స్య సహకార సంఘం చైర్మన్ మెట్టు సాయికుమార్, మత్స్య సహకార సంఘాల చైర్మన్లు తదితరులతో కలిసి చెరువులో చేప పిల్లలు వదిలారు. ఈ సందర్భంగా గణపురం సెంటర్ లో జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయక గెలిచిన రెండు సంవత్సరాలలో సుమారు 450 కోట్ల రూపాయల వివిధ అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. గత పాలకుల హయాంలో విధ్వంసం అయిన రాష్ట్రంలో విద్యా, ఉద్యోగాలు, ఆర్థికాభివృద్ధకి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్లులోపు విద్యుత్ తో పాటు పేదలకు సన్నబియ్యం, రైతులకు రుణమాఫీ, రైతుబరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ముదిరాజ్ సామాజిక వర్గానికి మొట్టమొదటిసారి మంత్రి పదవి ఇచ్చారని తెలిపారు. చేపలు వ్యాపారం ద్వారా మత్స్యకారులు వ్యాపారులుగా ఎదగాలని తెలిపారు. మొబైల్ వాహనాలు ద్వారా చేపల విక్రయానికి 80 వాహనాలు మంజూరు చేసామని తెలిపారు. మత్స్య సంపద అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం 123 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. అభివృద్ధి అజెండాతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో ప్రజల సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు. యువత మత్తు వదిలి గ్రౌండ్ బాట పట్టాలని జిల్లాలో క్రీడా మైదానాలు నిర్మాణానికి 5 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఘనపురం చెరువులో 770 మంది మత్స్యకారులు సభ్యులు ఉన్నారని తెలిపారు. గత సంవత్సరం 7.50 లక్షలు చేప పిల్లలు పోయాల్సి ఉండగా లక్ష మాత్రమే పోసారని అవినీతి జరిగిందని, తాను శాసన సభలో కూడా ప్రస్తావించానని విచారణ నిర్వహించి బాధ్యులైన అధికారు లపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం 14.50.లక్షల చేప పిల్లలు పోసినట్లు తెలిపారు. 2000 మంది మత్స్యకారుల కుటుంబాలు ఉన్నాయని కుటుంబాలకు ఫంక్షన్ హాలు నిర్మించాలని మంత్రిని కోరగా తక్షణమే 50 లక్షల రూపాయలతో కళ్యాణ మండపం నిర్మించడానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక హబ్ గా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 58,000 ఉద్యోగాలు ఇచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎ మత్స్య సహకార సంఘాల చైర్మన్లు రాజు, మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు కిష్టప్ప, శ్రీదేవి, పిఏ సిఎస్ చైర్మన్ కుమార్ యాదవ్, జిల్లా మత్స్య శాఖ అధికారి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన







**సత్తుపల్లి/అక్టోబర్28(జర్నలిస్ట్ వార్త):** అప్రమత్తతతోనే ప్రమాదాలను చాకచక్యంగా నివారించవచ్చని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఊటుకూరి సునీత పేర్కొన్నారు. అగ్ని ప్రమాదాలను అరికట్టేందుకు, నివారణ పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. మంగళవారం సత్తుపల్లి అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులు, డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్ కు అగ్ని ప్రమాదం సంభవించిన సమయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమాపక అదనపు అధికారి వై వెంకటేశ్వర రావు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అవగాహన ఇలా గ్యాస్ లీకైన సమయంలో, ప్రమాదంలో గాయపడిన వారికి ప్రథమ చికిత్స, ముఖ్యంగా ఇళ్లలోని వంట గదిలో గ్యాస్ లీకేజీ అయినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు మంటలను అదుపులోకి తీసుకొచ్చే పరికరాలు, ఏ సమయంలో ఎలాంటి పరికరాలు ఉపయోగించాలన్న వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలు ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు వెంటనే 101 కి సమాచారం అందించాలన్నారు. అప్రమత్తతతోనే ప్రమాదాలను చాకచక్యంగా నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పీ విజయశ్రీ, ఎం ఎఫ్ సిలివేరు సాహితీ, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**- జిల్లా స్థాయికి ఎంపికైన సెయింట్ సావియో స్కూల్ విద్యార్థులు**

**- విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్**





**తొర్రూర్/అక్టోబర్ 28(జర్నలిస్ట్ వార్త):** చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్ అన్నారు.కబడ్డి, వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైన సెయింట్ సావియో ప్రైవేట్ స్కూల్ విద్యార్థులను ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్ మంగళవారం అభినందించారు.మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం చెర్లపాలెం గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఇటీవల నిర్వహించిన ఎస్‌జీఎఫ్ఐ 69వ క్రీడోత్సవాల్లో సెయింట్ సావియో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కబడ్డి, వాలీబాల్ విభాగాల్లో పోటీ పడి పది మంది విద్యార్థులు విజయాలు సాధించగా, అందులో ఐదుగురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.విద్యార్థులు మొత్తం 8 గోల్డ్ మెడల్స్, 2 సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ విద్యార్థులకు మెడల్స్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.క్రీడల్లోనూ మెరుస్తూ ముందుకు సాగండిఈ సందర్భంగా వారుమాట్లాడుతూ %“విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి. కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు పేరుప్రఖ్యాతలు తెచ్చేలా ప్రతిభ కనబరచాలి. క్రీడా స్ఫూర్తితో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ రాణించాలని ఆశిస్తున్నాను” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కేసులు నిజమైతే హైదరాబాద్ వీడుతా

**లేదంటే కెటిఆర్, హరీష్ రావు వీడుతారా**

**జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ సవాల్**



హైదరాబాద్,**అక్టోబర్ 28 (జర్నలిస్ట్ వార్త) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ , బీఆర్ఎస్ నేతల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు నడుస్తున్నాయి. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ పై బీఆర్ఎస్ నేతలు సంచలన ఆరోపణలు చేశారు. దీనికి ప్రతిగా నవీన్ యాదవ్ బీఆర్ఎస్ నాయకులకి గట్టి సవాల్ విసిరారు. తన మీద పెట్టిన కేసులు నిజమైతే తాను రాజకీయాలని వదిలి.. హైదరాబాద్ విడిచి వెళ్లిపోతానని ఛాలెంజ్ చేశారు. కానీ ఆ కేసులు ఫాల్స్ అని తేలితే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు రాజకీయాల నుంచి తప్పుకోవడానికి సిద్ధమా..? అంటూ సవాల్ విసిరారు. కేసీఆర్ ప్రభుత్వం తనపై, తన కుటుంబ సభ్యులపై, అనుచరులపై ఒకే సంవత్సరంలో 20 నుంచి 30 తప్పుడు కేసులు పెట్టిందని ధ్వజమెత్తారు. తన మీద రౌడీ అని ప్రచారం చేయడంపై బీఆర్ఎస్ నేతల కుట్ర ఉందని విమర్శించారు నవీన్ యాదవ్. తనకు న్యాయవ్యవస్థ నమ్మకం కలిగించిందని.. తనను కాపాడిందని ఉద్ఘాటించారు. అలాగే, కాంగ్రెస్ ప్రచార రథాన్ని తగులబెట్టే ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలపై కూడా కేసు నమోదైందని తెలిపారు. పోలీసులు ఈ విషయంపై చర్య తీసుకుంటారని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్‌పైన విశ్వాసం ఉంచారని నవీన్ యాదవ్ నొక్కిచెప్పారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ గెలుపుతోనే సాధ్యమవుతుందని నవీన్ యాదవ్ స్పష్టం చేశారు.

--------------------


# మొంథా తుపాను నేపథ్యంలో రైతు సోదరులు అప్రమత్తంగా ఉండాలి



**తల్లాడ/అక్టోబర్28(జర్నలిస్ట్ వార్త):** మొంథా తుపాను నేపథ్యంలో రైతు సోదరులు అప్రమత్తంగా ఉండాలని మంగళవారం వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతల్లాడ మండల కేంద్రంలో రైతు సోదరులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలిధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లలో రైతులకు నష్టం జరగకుండా చూడాలి అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా రైతు సోదరులకు అన్ని విధాల అధికారులు అండగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మొందా తుఫాన్ నేపథ్యంలో జిల్లా కలెక్టర్లను, సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సూచించిందనారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే గిట్టు బాటు ధర

### - వర్దన్నపేట మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి



**రాయపర్తి/అక్టోబర్ 28(జర్నలిస్ట్ వార్త):**ప్రభుతం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రాగన్నగూడెం, గణేష్ కుంట తండా, మహబూబ్ నగర్,బంధనపల్లి,కొత్తూరు,ఏకే తండా,సూర్య తండ, పెరికేడ్, ఊకల్,గట్టిగల్ పానిష్ తండ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వానాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు ధర తోపాటు సన్న వడ్లకు 500 రూపాయల బొనస్ ను అందిస్తుందని అన్నారు.రైతులు కొనుగోలు కేంద్రాలను నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని కోరారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా నిర్వాహకులు చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఎం దాసు, ఏపిఎం రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,మార్కెట్ డైరెక్టర్ దామోదర్, కాంగ్రెస్ నాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, చెవ్వ కాశీనాదం, మాందాటి సుదర్శన్ రెడ్డి, మునావత్ రవి, సోమ్లా నాయక్,భద్రు నాయక్,పరమేశ్,తదితరులు పాల్గొన్నారు.

# యాతాలకుంట గ్రామం లో ఘనంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు వేడుకలు....




**సత్తుపల్లి/అక్టోబర్28(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామం మెయిన్ రోడ్డు బస్ స్టాండ్ సెంటర్ వద్ద పార్టీ నేతలంతా కలిసి ముందుగా కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉప సర్పంచ్ వెచ్చ రామ్ ప్రసాద్, సొసైటీ డైరెక్టర్ చింతాల లక్ష్మి నారాయణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం బాలకృష్ణ, గంధం వెంకటేశ్వర్లు, గంధం సత్తిబాబు,గుండు వీరభద్రం ,రాయల శ్రీకాంత్, వలసపల్లి నాగేశ్వరావు, వి.రామాంజనేయులు,ఇంద్రసేనారెడ్డి, నాగేష్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# అడసర్లపాడులో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం..


### వైరా కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత శిబిరం



**వైరా/అక్టోబర్28(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి మండలంలోని అడసర్లపాడు గ్రామంలో సత్తుపల్లి లైన్స్ క్లబ్,లయన్స్ ఐ హాస్పిటల్, వైరా ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిభిరం విజయవంతంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిభిరంలో సుమారు 250మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 50మందికి కంటి అపరషన్స్ గుర్తించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ సర్వీస్ కోఆర్డినేటర్ గండ్ర సోమిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు లయన్స్ కంటి ఆసుపత్రి చేస్తున్న సేవలను అభినందించారు. లయన్ డాక్టర్ కాపా మురలీకృష్ణ ఐ హాస్పిటల్ చైర్మన్, ఐ హాస్పిటల్ నిర్వాహకులు లయన్ శ్యాంబాబు ఉండ్రు, డాక్టర్ రవిచంద్ర, కంటి ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ సర్వీస్ కోఆర్డినేటర్ గండ్ర సోమిరెడ్డి, క్యాంప్ చైర్మన్ కాసర చంద్రశేఖర్ రెడ్డి, క్యాంపు చైర్మన్ లయన్ పెనుగొండ రమేష్, సత్తుపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవి, సెక్రెటరీ ఎన్.వి.రమణ, ట్రెజరర్ చల్లగుండ్ల అప్పారావు, లయన్స్ క్లబ్ సభ్యులు కంటి వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# పసునూటి అభిరామ్‌కు మంత్రి శ్రీహరి సన్మానం

## - రాష్ట్రస్థాయి సైక్లింగ్‌లో ప్రతిభ




**గణపురం/అక్టోబర్ 28 (జర్నలిస్ట్ వార్త):** గణపురం మండల కేంద్రానికి చెందిన పసునూటి అభిరామ్ చిన్నతనం నుంచే చదువుతో పాటు ఆటల్లో ఆసక్తి చూపుతూ క్రీడా రంగంలో ప్రతిభ చాటుకుంటున్నాడు. ఇటీవల నిర్వహించిన సీఎం కప్ 2024 - 25లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా తరపున రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలో పాల్గొని విజయం సాధించగా మంగళవారం క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అభిరామ్ ను శాలువాతో సన్మానించారు. ప్రస్తుతం అభిరామ్ గణపురం మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఆదర్శ మోడల్ పాఠశాలలో 9వ తరగతిలో విద్యనభ్యసిస్తున్నాడు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రీడా రంగంలో ప్రతిభ చూపుతున్న ప్రతి విద్యార్థికి ప్రభుత్వం పూర్తి స్థాయి ప్రోత్సాహం అందిస్తుందని, ఆర్థిక పరంగా ఎలాంటి ఇబ్బంది ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు.

# ప్రతిష్ఠాపనకు ముందుకు వచ్చిన దాతలు



**గణపురం/అక్టోబర్28 (జర్నలిస్ట్ వార్త):** గణపురం మండల కేంద్రంలోని ప్రఖ్యాతిగాంచిన కాకతీయుల కాలం నాటి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో కార్తీకమాసంలో గణపతి శివలింగ నవగ్రహా అష్ట బలిపీఠ కుంభాభిషేకం ప్రతిష్టాపన కార్యక్రమానికి గాని స్థానిక గణపురం మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ దుగ్యాల సుమతి దేవేందర్ రావు దంపతులు 10516 రూ ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కి నగదుగా ఇవ్వడం జరిగింది ఇందులో భాగంగా ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు ఇవ్వడం జరిగింది ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్ మూలా శ్రీనివాస్ గౌడ్ భటిక స్వామి బూర రాజగోపాల్ గౌడ్ మాదాసు మొగిలి గౌడ్ మాదాసు అర్జున గౌడు ఉయ్యాల బిక్షపతి గౌడ్ దయ్యాలభద్రయ్య పాండవుల భద్రయ్య మోటపోతుల రాజన్న గౌడ్ గోరంటల రాజన్న గుప్త పాల్గొన్నారు.

# పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సామాజిక సమస్యలపై కళాజాత ప్రదర్శన..



**బయ్యారం/అక్టోబర్ 28(జర్నలిస్ట్ వార్త):** బయ్యారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వెంకట్రామపురం గ్రామంలో మూఢనమ్మకాలు,మహిళలపై అత్యాచారాలు,వేధింపులు, డయల్100,బాణామతి తదితర అంశాలపై కళాజాత బృందం మంగళవారంఅవగాహన కల్పించింది.ఈ సందర్భంగా సీఐ రవి కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలు,ఈవ్ టీజింగ్,గంజాయి, ఆన్లైన్ గేమింగ్,సీసీ కెమెరాల ప్రాధాన్యత,మహిళలు-చిన్నారుల రక్షణ,సంబంధిత చట్టాలపై అవగాహన కల్పించారు.మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, అపరిచిత వ్యక్తులు,అనుమానిత వ్యక్తులు కనిపిస్తే డయల్ 100కు ఫోన్ చేయాలని ఎస్సై తిరుపతి సూచించారు.అనంతరం కళాజాత బృందం తన ప్రదర్శనల ద్వారా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాజాత ఇంచార్జ్ వడ్లకుండ సతీష్, మదాకు తిరుపతి,మచ్చ పృథ్వి రాజ్,హెడ్ కానిస్టేబుల్ స్వరన్ కుమార్,కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం కోసం బాధితుడు

## పట్టించుకోని పోలీసు వ్యవస్థ

### సంఘీభావం తెలిపిన ఇల్లందు కాంగ్రెస్ సీనియర్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు




**బయ్యారం/అక్టోబర్ 28(జర్నలిస్ట్ వార్త):** సెప్టెంబర్ 21వ తేదీ సాయంత్రం ఏడు గంటలకు బయ్యారం బస్టాండ్ సెంటర్లో బీసీసీ బ్యాంకు ముందు సాయంత్రం ఏడు గంటలకు నాపై కిడ్నాప్ అత్యాయత్నం చేసిన వ్యక్తులపై 40 రోజులు కావస్తున్న కేసును నీరుగారిస్తున్న పోలీసుల చేరను నిరసిస్తూ బయ్యారం బస్టాండ్ సెంటర్లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు నిన్నటి నుండి రిలే నిరసన దీక్ష చేయడం జరుగుతుంది.ఈ దీక్షకు రెండవ రెండవ రోజున ఇల్లెందు నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఛీమల వెంకటేశ్వర్లు మద్దతు ప్రకటిస్తూ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దశాబ్దాల కాలం నుండి కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన వారిని పట్టించు కునే వారే లేరని వారిని పక్కన పెట్టి అవకాశ వాదులు పార్టీ పిరాయించిన వారికి ప్రాధాన్యతనిస్తూ మనోవేదన గురి చేస్తూ ఇబ్బందుల పాలు చేస్తున్నారని అధికారము ఎక్కడ ఉంటే అక్కడ ఉండే కొంతమంది తమ స్వార్ధ ప్రయోజనాల కోసం పార్టీలు మారుతు ఒంటెద్దు పోకడలని ప్రశ్నచ్చిన వారిపై భౌతిక దాడులు చేయడం క్షమించరానిదని ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే ఊరుకునే ప్రసక్తి లేదని ఇలాంటి అవకాశ వాదుల ఆట కట్టిస్తామని తెలిపారు. ఇలాంటి వ్యక్తులకు పార్టీలో కొనసాగే అర్హత లేదని వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని పార్టీ అధిష్టానానికి తెలియజేస్తానని వీరికి చట్ట ప్రకారం శిక్షించాలని తెలిపారు.

# పిఎసిఎస్ ద్వార దాన్యం కొనుగోలు చేయాలి.

## -పి ఎ సి ఎస్ డైరెక్టర్ మాచర్ల కనుక రాజు




**వేలేరు/అక్టోబర్28(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దాన్యం కొను గోలును కేవలం ఐకెపి ద్వారానే కాకుండా పిఎసిఎస్ ద్వారా కూడా కొనుగోలు చేయాలని వేలేరు మండల పి ఎ సి ఎస్ డైరెక్టర్ మాచర్ల కనుక రాజు అన్నారు. మంగళవారం వేలేరు మండలంలోని పీచర గ్రామంలోని పిఎసిఎస్ గోదాము ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్టేషన్ ఘన్పూర్ ఎంఎల్ఎ కడియం శ్రీహలరి పీచర గ్రామంలోసోమవారం ఐకెపి ఆధ్వర్యంలో దాన్యకొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించి మాట్లాడుతూ కేవలం కొంత మంది కలువు గింజలు చెప్పిన విధంగానే ఐకెసి ఆధ్వర్యంలోని మహిళలే దాన్యం కొనుగోలు చేయడం ద్వారం పలురకాల సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నందున ఆసమస్యలను దృష్టిలో ఉంచుకొని పిఎసిఎస్ ద్వారా కూడా దాన్యం కొనుగోలు చేయాలి అన్నారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవిందర్, పోలు తిరుపతి, మేకల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.


# కడియం శ్రీహరి విమర్శలు సరైనవి కావు.

## -బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగారావు.



**వేలేరు/అక్టోబర్ 28(జర్నలిస్ట్ వార్త):** వేలేరు మండలాన్ని అభివృద్ధి చేసింది ఎవరో తెలిసికూడా విమర్శలు చేయడం స్టేషన్ ఘన్పూర్ ఎంఎల్ఎ కడియం శ్రీహరి కి తగదని బిఆర్ఎస్ పార్టీ వేలేరు మండల అధ్యక్షుడు మరిజె నర్సింగారావు అన్నారు. మంగళవారం వేలేరు మండలకేంద్రంలోని మాజీ సర్పంచ్ కాయిత మాధవరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేషంలో మాట్లాడుతూ వేలేరు మండలాన్ని ఏర్పాటు చేయడంలో కానీ మండలాన్ని అభివృద్ధి చేయడంలో వేలేరు మండలముద్దు బిడ్డ జనగామ ఎంఎల్ ఎ డా,వల్లా రాజేశ్వర్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ మాజీఎంఎల్ఎ డా. టి. రాజయ్య కృషి ఎంతగానో ఉందని టిఆర్ఎస్ పార్టీ . వేలేరు మండల అధ్యక్షుడు మరిజే నర్సింగరావు అన్నారు. మంగళవారం వేలేరు మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ కాయిత మాధవ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కడియం శ్రీహరి బిఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరగానే గతం మరచిపోయి మాట్లాడడం సరైందికాదని అన్నారు. వేలేరు మండల ఏర్పాటు విషయంలో కానీ వేలేరు మండలాన్ని అభివృద్ధి పరిచిన విషయం తెలిసి కూడా ఇలాంటి చౌకబారు విమర్శలు చేయడం మీకు తగదని అన్నారు వేలేరు మండల అభివృద్ధికి కృషి చేసింది ఎవరోనని ఇకనైనా నిజనిజాలు తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. కార్యక్రమంలో కాయిత మాధవరెడ్డి, ఆంగోతు సంపత్, జాని, నూత్రపు నంవత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కనకదుర్గ అమ్మవారికి పంచామృత అభిషేకం

**స్టేషన్ ఘన్ పూర్/అక్టోబర్28 (జర్నలిస్ట్ వార్త):** మండలంలోని తాటికొండ గ్రామంలో గల శ్రీ కనకదుర్గా దేవి అమ్మవారి దేవాలయంలో కార్తీకమాసం సందర్భం గా మంగళవారం రోజున అమ్మవారికి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు,తదితర పూజ లు అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. పూజల అనంతరం తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించు కుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు జీడి కంటి వరుణాచార్యులు, దేవలయ ధర్మకర్తల మండలి సభ్యులు,భక్తులు మహిళలు, తది తరులు పాల్గొన్నారు.

# మంచినీళ్ల చెరువు గండిని పూడ్చిన అధికారులు



**రాయపర్తి/అక్టోబర్ 28(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని మంచి నీళ్ల చెరువు ఇటివల కురుస్తున్న వర్షాలకు గండి పడింది సమాచారం తెలుసుకున్న ఇరిగేషన్ అధికారులు కాంగ్రెస్ నాయకులతో కలిసి గండిని మొరం మట్టి తో పూడ్చారు.ఈ కార్యక్రమంలో ఈఈ రమేష్ బాబు,ఇరిగేషన్ డిఈ కిరణ్ కుమార్, జేఈ బాలదాసు, ఏఈ శంకర్,వర్ధన్నపేట మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్,పాలకుర్తి సోమనాధ ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డీ,మాజీ మండల ఎస్టీ సేల్ అధ్యక్షుడు రవి నాయక్,మాందాటి సుదర్శన్ రెడ్డి,ఇల్లందుల భగవాన్,ఎండీ ఉస్మాన్,చెవ్వ కాశినాథం, కసరబోయిన రాజు,ఎండి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్‌హౌస్

## అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన

**వర్ధన్నపేట/అక్టోబర్28(జర్నలిస్ట్ వార్త):**
పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా వర్ధన్నపేట పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఓపెన్‌హౌస్ కార్యక్రమం నిర్వహించారు.

**ఫుస్కోస్ స్కూల్ విద్యార్థుల సందర్శన**

వర్ధన్నపేట పట్టణంలోని ఫుస్కోస్ స్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు.

**ఎస్ఐ సాయిబాబు, మెరుగు రాజు మార్గదర్శకత్వంలో అవగాహన**

విద్యార్థులకు ఎస్ఐ సాయిబాబు, మెరుగు రాజు, పోలీస్ సిబ్బంది పోలీస్ కార్యకలాపాలపై విపులంగా వివరించారు.

**స్టేషన్ వ్యవస్థ - సాంకేతికత పరిచయం**

రిసెప్షన్ వ్యవస్థ, కేసు డైరీలు, సాంకేతిక పరికరాల వినియోగం, పోలీస్‌లు ఉపయోగించే ఆయుధాలను




విద్యార్థులకు చూపించారు.

**ఫిర్యాదు నుంచి కోర్టు వరకు – పూర్తి వివరాలు**

పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదు మొదటి దశ నుంచి కోర్టు వరకు జరిగే ప్రక్రియను దశలవారీగా వివరించారు.

**విభాగాల పరిచయం**

సన్నిహిత, ఇన్‌చార్జ్, రైటర్స్, లాక్‌అప్స్, ప్రాపర్టీ రూమ్




వంటి విభాగాలను విద్యార్థులు ప్రత్యక్షంగా చూశారు.

**సామాజిక సేవలో పోలీస్ పాత్ర ముఖ్యమైంది**

ఈ సందర్భంగా ఎస్ఐ సాయిబాబు మాట్లాడుతూ ం “పోలీస్ సేవ సమాజ రక్షణకు మూలాధారం. పిల్లలు పోలీస్ విధుల ప్రాముఖ్యత తెలుసుకుని క్రమశిక్షణతో ఎదగాలి” అన్నారు.

# మొగిలిచర్లలో తల్లి, ఇద్దరు చిన్నారులు అదృశ్యం

**గీసుకొండ/అక్టోబర్28(జర్నలిస్ట్ వార్త):**
హనుమకొండ జిల్లా గీసుకొండ మండలం మొగిలిచర్ల గ్రామంలో తల్లి, ఇద్దరు చిన్నారులు అదృశ్యమయ్యారు. ఈ ఘటనపై గ్రామంలో ఆందోళన వ్యక్తమవుతోంది. వివరాల్లోకి వెళ్తే శఫీర్ బీగం (వయసు 31 ఏళ్లు), భర్త: శఫీర్ భాష్, నివాసం: నెక్కొండ, ప్రస్తుతం గీసుకొండ (డి), వడ్లపల్లిలో తాత్కాలికంగా నివసిస్తున్నారు. అక్టోబర్ 27న ఉదయం 10 గంటల సమయంలో తన ఇద్దరు పిల్లలతో కలిసి ఇంటి నుండి బయలుదేరి వెళ్లి తిరిగి రాలేదు. అదృశ్యమైన చిన్నారుల్లో పెద్ద కూతురు సానియా (వయసు 9 ఏళ్లు) నాలుగో తరగతి చదువుతోంది. చిన్న కూతురు ఫాతిమా (వయసు 6 ఏళ్లు) మొదటి తరగతి

విద్యార్థిని అని కుటుంబ సభ్యులు తెలిపారు.ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ విషయంపై గీసుకొండ పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. సీఐ విశ్వేశ్వర్ మాట్లాడుతూ తల్లి, ఇద్దరు పిల్లలు ఎక్కడికి వెళ్లారో గుర్తించేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. సీసీటీవీ ఫుటేజీలు పరిశీలిస్తున్నాంమని. సమీప గ్రామాల్లోనూ సమాచార సేకరణ జరుగుతోందన్నారు.

ప్రజలు ఎవరైనా వారిని గమనిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలఅని తెలిపారు.తల్లి, పిల్లలను గీసుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా గమనించిన వారు వెంటనే సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 8712685240, 8712685251, 8712685250, 8712685031

# పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా సైకిల్ ర్యాలీ.





**బయ్యారం/అక్టోబర్ 28( జర్నలిస్ట్ వార్త):** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని బయ్యారం పోలీస్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సైకిల్ ర్యాలీలో సీఐ రవి కుమార్,ఎస్ఐలు తిరుపతి,మైబుబితో పాటు,యువత,చిన్నారులు,,పోలీస్ సిబ్బంది ఉత్సహంగా పాల్గోన్నారు.ఈ సైకిల్ ర్యాలీ స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభించారు.పోలీస్ స్టేషన్ నుండి గాంధీ సెంటర్ మీదుగా మెయిన్ రోడ్డు లోని అంబేద్కర్ సెంటర్ నుండి మళ్ళీ తిరిగి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీలో పోలీస్ అమర వీరులకు జోహర్లు నినాదాలు చేస్తు ఉత్సహపర్చారు.ఈ సందర్భంగా సీఐ రవి కుమార్ మాట్లాడుతూ ప్రతి రోజు సైక్లింగ్ చేయడం ద్వారా మరింత ఆరోగ్యంగా వుండటంతో పాటు, రోజంతా ఉత్సహంగా తమ విధుల్లో రాణించవచ్చని,అలాగే పోలీస్ అమరవీరులను స్మరిస్తూ నిర్వహించిన ఈ ర్యాలీలో పాల్గోన్న ప్రతి ఒక్కరికి పోలీస్ అమరవీరుల కుటుంబాలతో పాటు పోలీసుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ ర్యాలీలో హెడ్ కానిస్టేబుల్స్ పాపారావు,స్వరన్, కానిస్టేబుల్స్ మాగ్బుల్ పాషా,సుబ్రామణ్యం, కోటేశ్వరరావు,హరిదాస్,మహేష్,కనక, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నోబెల్ విజేతల సేవలు - విద్యార్థుల్లో స్ఫూర్తి జ్వాల



**హనుమకొండ బ్యూరో /అక్టోబర్ 28 (జర్నలిస్ట్ వార్త):**
హనుమకొండ జిల్లా ధర్మసాగర్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో సోమవారం “2025 నోబెల్ బహుమతి గ్రహీతలు మరియు వారి సమాజానికి చేసిన సేవలు” అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాసం జరిగింది. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత, సామాజిక చైతన్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి మాధవి అధ్యక్షత వహించారు.

జన విజ్ఞాన వేదిక పర్యావరణ ఉపసమితి కన్వీనర్ ధర్మప్రకాశ్ ప్రధాన వక్తగా పాల్గొని, భౌతిక, రసాయన, వైద్యం, సాహిత్యం, శాంతి, ఆర్థిక శాస్త్రం విభాగాల్లో నోబెల్ బహుమతుల ప్రాధాన్యతను వివరించారు. 2025 నోబెల్ బహుమతి గ్రహీతల పరిశోధనలు ప్రపంచాన్ని మరింత సుస్థిరంగా, శాంతియుతంగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు వివరించారు.

ప్రిన్సిపాల్ మాధవి జన విజ్ఞాన వేదిక ఇలాంటి అవగాహన కార్యక్రమాలు గ్రామీణ విద్యార్థులకు ప్రేరణాత్మకంగా, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేవిగా ఉంటాయని పేర్కొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**-అంబేద్కర్ యువజన సంఘాలను పటిష్టపరచాలని పిలుపు**

**-రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మాంకాల యాదగిరి**



**చెన్నారావుపేట/అక్టోబర్ 28(జర్నలిస్ట్ వార్త):**డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చూపించిన మార్గంలో యువత నడవాలని, ఆయన ఆశయ సాధనకు ప్రతి సభ్యుడు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం (1033/77) వరంగల్ జిల్లా అధ్యక్షుడు మాంకాల యాదగిరి పిలుపునిచ్చారు.చెన్నారావుపేట మండలంలోని మహిళా సమైక్య సమావేశ హాల్‌లో మండల ఇన్‌చార్జి నర్మెట్ట యాదగిరి ఆధ్వర్యంలో, జిల్లా ఉపాధ్యక్షుడు మాడారపు మాణిక్యం అధ్యక్షతన జరిగిన మండల స్థాయి సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మాంకాల యాదగిరి మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్క యువజన సంఘం సభ్యుడు తప్పనిసరిగా సంఘ ప్రాథమిక సభ్యత్వం పొందాలి. సభ్యత్వం పొందిన వారికే ఉన్నత పదవులు లభిస్తాయి. సభ్యత్వం లేకుండా సంఘ నిర్మాణం సాధ్యం కాదు. సభ్యుల చురుకుదనం ఉంటేనే సంఘం పటిష్టమవుతుంది” అని పేర్కొన్నారు. అంబేద్కర్ కళలు కన్నా సమాజ నిర్మాణానికే కృషి చేశారు. ఆయన ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, సమానత్వం, న్యాయం, సోదరభావం కలిగిన సమాజ నిర్మాణానికి యువత కృషి చేయాలి” అని మాంకాల యాదగిరి పిలుపునిచ్చారు.తరువాత మండల స్థాయి సంఘ నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణపై చర్చ జరిపి కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో నర్మెట్ట యాదగిరి, సాధు నర్సింగరావు, రూపిక శ్రవణ్, కన్నం సందీప్, మంచాల హరీష్ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో టి.సాయిబాబు, సౌరపు సాంబరాజు, జల్లె బాలకృష్ణ, బాకీ సాయికుమార్, ఆరకాల కృష్ణ, జే.రాజు, ఎస్.రాజు, కే.శాంసన్, బాలస్వామి, ఎస్.రవీందర్, మంచాల గణేష్, గండి శ్రీకాంత్, జే.రమేష్ తదితర మండల పరిధిలోని గ్రామ శాఖ సభ్యులు పాల్గొన్నారు.

## 1.27 ఎకరాల పార్క్ స్థలానికి విముక్తి

**కబ్జా చెరనుంచి విడిపించిన హైడ్రా**



హైదరాబాద్,**అక్టోబర్ 28 (జర్నలిస్ట్ వార్త) :** : అక్రమ కట్టడాలు కూల్చేవేతే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రా.. ఆ దిశగా దూసుకుపోతోంది. మంగళవారం నగరంలో వేర్వేరు చోట్ల ఆక్రమణలు తొలగించింది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులతో కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఆయన ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకున్నారు. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలం కర్మన్‌ఘాట్ విలేజ్‌లోని హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో 1.27 ఎకరాల పార్క్ కబ్జా చేశారంటూ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా.. క్షేత్ర స్థాయిలో పరిస్థితిని పరిశీలించింది. పార్కు స్థలాన్ని లేఔట్‌లో చూపించి తర్వాత ప్లాట్లుగా విక్రయిస్తున్నారని గ్రహించి ఆక్రమణలను హైడ్రా తొలగించింది. చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా కాపాడినట్టు పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. శేరిలింగంపల్లి జోన్ చందానగర్ సర్కిల్ పరిధిలోని గంగారాం కాలనీలో సుభాష్‌నగర్ పేరిట 1974లో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు చెందినవారు లే ఔట్ వేశారు. ఇందులో 700 గజాల స్థలాన్ని ప్రజావసరాలకు కేటాయించారు. పేదల అవసరాల కోసం కేటాయించబడిన ఈ లేఔట్‌లో బడాబాబు పాగా వేశారు. ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాన్ని ఎ÷–లాట్లుగా మార్చాడు. ఇలా ఆక్రమణలకు గురైన స్థలాన్ని కాపాడాలని అక్కడి నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన హైడ్రా ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ వేసింది.

## జూబ్లీహిల్స్‌లో ప్రచార కార్యక్రమాలు రద్దు చేసుకున్న బిఆర్ఎస్

హైదరాబాద్,**అక్టోబర్ 28 (జర్నలిస్ట్ వార్త) :** బీఆర్ఎస్ సీనియర్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు కన్నుమూశారు. ఈ నేపథ్యంలో మంగళవారం నాటి పార్టీ కార్యక్రమాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రద్దు చేశారు. అదేవిధంగా జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచార కార్యక్రమాలను కూడా రద్దు చేస్తున్నట్లు ప్రటకించారు. మరోవైపు జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత.. హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు పార్థివదేహానికి నివాళులర్పించారు. ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# చిల్పూర్ ఆలయ అభివృద్ధికి ప్రతిపాదనను సిద్ధం చేయాలి

**... స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి -.ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన పొట్లపల్లి శ్రీధర్ రావు**

**...దేవాదాయ శాఖ ప్రిన్సిపల్,కమిషనర్ తో సమావేశం అయిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**స్టేషన్ ఘన్ పూర్/అక్టోబర్ 28 (జర్నలిస్ట్ వార్త) :**
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి 5 కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు. హైదరాబాద్ చేనేత భవన్ లోని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ఆలయాల అభివృద్ధి పై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ ఐఏఎస్, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ ఐఏఎస్, సంబంధిత అధికారులతో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా లోనే అతి ప్రాచీనమైన,ప్రముఖ్యత కలిగిన ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని దేవాదాయ శాఖ అధికారులను కోరారు.చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి 5 కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రతిపాదనలు సిద్ధంచేయాలని ఆలయ ఆవరణలో ఉన్న ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలనిఅన్నారు.ఆలయ అర్చకు ల నియామకానికి సంబందించిన ఫైల్ పెండింగ్ లో ఉందని వెంటనే అర్చకుల నియామక ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఆలయ సందర్శనకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. అలాగే మరో ప్రాచీన ఆలయం అయిన జీడికల్ రామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి సైతం 5 కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. వచ్చే నెల 4నుండి స్వామి వారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని వెల్లడించారు. నవాబ్ పేట కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధికి సంబంధించిన 1.03 కోట్ల పనుల ప్రతిపాదనల ఫైల్ పరిపాలన అనుమతికోసం పెండింగ్ లో ఉందని వెంటనే 1.03 కోట్ల అభివృద్ధిపనులకు మంజూరుఇవ్వాలని కోరారు. ఆలయ ఆవరణలో ప్రహరీ గోడ నిర్మాణం తో పాటు కోతుల బెడద అధికంగా ఉన్నందున సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు తిరుమలనాథ స్వామి ఆలయానికి సంబందించిన 1.09 ఎకరాల దేవాదాయ శాఖ భూమి అన్యాక్రాంతం కాకుండా మున్సిపాలిటీకి లీజుకు అనుమతి ఇవ్వాల ని కోరారు. మున్సిపాలిటీకి లీజుకు ఇవ్వడం ద్వారా ఆలయ భూమిని రక్షించడంతో పాటు ప్రజలకు ఉప యోగకరంగా మారుతుందని తెలిపారు. జీడికల్ - రామచంద్ర స్వామి ఆలయం, చిల్పూర్ - బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయం, స్టేషన్ ఘనపూర్ - తిరుమలనాథస్వామి ఆలయం,నవాబ్ పేట - కోదండ రామస్వామి ఆలయం,చిన్నపెండ్యాల- లక్ష్మినరసింహ స్వామి ఆలయం, జఫర్ గడ్ - లక్ష్మి నరసింహ స్వామి ఆలయాలకు చెందిన భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతం,అక్రమణలకు గురి కాకుండా సర్వే చేసి హద్దులు నాటడంతో పాటు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ రామకృష్ణ రావు, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, సంబంధిత దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గేమ్‌ఛేంజర్‌గా యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు

**విద్యా రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ**

**వచ్చే ఏడునుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్**

**డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి**



ఖమ్మం,**అక్టోబర్ 28 (జర్నలిస్ట్ వార్త) :**
రాష్ట్ర విద్యా వ్యవస్థను గేమ్ చేంజర్‌గా మార్చే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా మధిర క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో విద్యా రంగంపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. విద్యా రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలవాలన్న దృష్టితో సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని చెప్పారు. ఆ దిశగా ఆర్థికశాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు.గ్రామీణ యువత పోటీ పరీక్షల కోసం దూరప్రాంతాలకు వెళ్లి ఖర్చులు పెట్టాల్సిన అవసరం లేకుండా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. డిజిటల్ లైబ్రరీ, నిష్ణాతులైన అధ్యాపకులచే ఆన్‌లైన్ కోచింగ్, పోటీ పరీక్షలకు అవసరమైన మొత్తం స్టడీ మెటీరియల్ ఈ సెంటర్లలో అందుబాటు లోకి తీసుకొస్తామన్నారు. ఖమ్మం జిల్లాలో ఐదు ప్రదేశాల్లో ఇవి ప్రారంభించేందుకు చర్యలు వేగవంతం చేశామని చెప్పారు. పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ అందించేందుకు కూడా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని భట్టి ప్రకటించారు. మారుతున్న పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా, పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజనీరింగ్ కళాశాలలుగా దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రతి మండలంలో మూడు ప్రభుత్వ పాఠశాలలను మోడల్ స్కూళ్లుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌలిక వసతులు, బోధనా సౌకర్యాలు పెంచుతున్నామని స్పష్టం చేశారు.ప్రతి పది గ్రామాలకు ఒక పాఠశాలను గుర్తించి అప్‌గ్రేడ్ చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ఇంటర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని స్థానిక సీఎస్ఆర్ నిధుల ద్వారా అందించే విధంగా సూచనలు ఇచ్చామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల పైన సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసి విద్యుత్‌లో స్వయం సమృద్ధిని సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

-----